నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

ప్రజల దృక్పథాల్లో మార్పులు.. పర్యావరణంలో నవకల్పనలు

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

పర్యావరణ సుస్థిరాభివృద్ధి

World Commission on Environ ment and Development (WCED) 1985 వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు.

- WCED చైర్మన్ : బ్రంట్‌లాండ్
- బ్రంట్‌లాండ్ కమిషన్ నివేదిక 'మన భవిష్యత్'
- యూఎన్‌వో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2015 సెప్టెంబర్‌లో ఆమోదించింది.
- అజెండా -2030 లక్ష్యాలు 17 కాగా ఉప లక్ష్యాలు 169 ఉన్నాయి.
- సుస్థిరాభివృద్ధిలో పర్యావరణం, సమాజం, ఆర్థిక వ్యవస్థ అనేవి ముఖ్యాంశాలు.
- యూఎన్‌వో 2005-2015 దశాబ్దాన్ని 'సుస్థిరాభివృద్ధి కోసం విద్య'గా ప్రకటించింది.
- భవిష్యత్తు తరాలకు సహజ వనరులను అందించడమే సుస్థిరాభివృద్ధి.
- 1983 ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నార్వే ప్రధాని బ్రంట్‌లాండ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పర్యావరణం-అభివృద్ధి అనే సదస్సులో పర్యావరణవేత్తలు తరచూ ఉపయోగించే సుస్థిరాభివృద్ధి అనే భావనను పర్యావరణ సమస్యలను ఎదుర్కొనే ఉద్దేశంతో అభివృద్ధి స్థానంలో సుస్థిరాభివృద్ధి అనే నూతన భావన ప్రవేశపెట్టారు. ఈ నివేదిక 'మన ఉమ్మడి భవిష్యత్తు' అనే పేరుతో 1987 సంవత్సరంలో ఐరాస ఆమోదించగా 1988లో అమల్లోకి వచ్చింది.
- బ్రంట్‌లాండ్ నిర్వచనం ప్రకారం 'ఏ అభివృద్ధి అయినా ప్రస్తుత ప్రజల కనీస అవసరాలను తీరుస్తూ భవిష్యత్ తరాల వారికి వనరులను మిగిల్చే విధంగా వాటిని వివేకవంతంగా వినియోగించడం ద్వారా సాధించే అభివృద్ధినే 'సుస్థిరాభివృద్ధి'గా పిలుస్తారు.

సుస్థిరాభివృద్ధిలోని ప్రధానాంశాలు

- వనరులను వాటి పునరుత్పాదక శక్తికి మించి వినియోగించకూడదు
- పునరుత్పత్తి చెందని ఇంధన వనరుల స్థానంలో పునరుత్పత్తి చెందేటటువంటి కాలుష్య పదార్థాలను పర్యావరణంలో విసర్జించకూడదు.
- అభివృద్ధి అనేది ప్రపంచంలో అన్ని దేశాల్లో అన్ని వర్గాల ప్రజలకు కనీస అసరాలు తీర్చే విధంగా ఉండాలి.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు

- అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం, విద్య, ఆరోగ్య, ప్రజా జీవనంలో భాగస్వామ్యం, నాణ్యమైన పర్యావరణం, సమన్యాయాన్ని పెంపొందించడం, వనరుల సమాన పంపిణీ, భవిష్యత్ తరాల కనీస అవసరాలను తీర్చడానికి వనరులను అందుబాటులో ఉంచే విధంగా ప్రస్తుత అభివృద్ధి విధానాలను తీర్చిదిద్దడం మొదలైన అంశాలు సుస్థిరాభివృద్ధిలో సమ్మిళితం చేస్తారు.
- సహజ వనరులను ప్రస్తుత అవసరాలకు ఏ స్థాయిలో వినియోగిస్తామో అదే స్థాయిలో వాటిని పునరుత్పత్తి చెందించడానికి చర్యలు చేపట్టాలి.
- అభివృద్ధి అనేది పర్యావరణానికి హాని కలుగజేయని రీతిలో ఉండాలి. అంటే ఆర్థికాభివృద్ధి అనేది భావితరాల జీవన ప్రమాణాలను దెబ్బ తీయకూడదు.
- సుస్థిరాభివృద్ధి కొనసాగింపునకు నిరంతర జీవ వైవిధ్య పరిరక్షణకు పాటుపడాలి.
- కాలుష్యరహితమైన, పునరుత్పాదక, చౌకగా లభ్యమైన శక్తి వనరుల వినియోగాన్ని పెంపొందించి అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి.
- గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో సుస్థిరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి.
- సుస్థిరాభివృద్ధికి దోహదపడేలా సముద్ర ఉత్పత్తులు, సముద్ర వనరుల పరిక్షణ చేపట్టాలి.
- ఎడారీకరణ, అడవుల నిర్మూలన, భూసారం తగ్గుదలను అరికట్టాలి.
- సుస్థిరాభివృద్ధి దశలో ప్రపంచ భాగస్వాములను ప్రోత్సహించడంతో పాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడం.

సుస్థిరాభివృద్ధి ప్రాధాన్యం

- 2002 సంవత్సరం జొహాన్నెస్‌బర్గ్ సదస్సులో యూఎన్‌వో 2005-15 దశాబ్దాన్ని 'సుస్థిరాభివృద్ధి కోసం విద్య'గా ప్రకటిస్తూ ప్రపంచ స్థాయిలో సుస్థిరాభివృద్ధి ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని దాని ప్రాధాన్యతలను తెలిపింది.. అవి:
- పర్యావరణం పట్ల ప్రజల దృక్పథాల్లో మార్పులు తీసుకురావాలి. అంటే పర్యావరణాన్ని దుర్వినియోగపరచడానికి బదులు పరిరక్షణలో వారు భాగస్వాములు అయ్యే విధంగా, అత్యాశకు కాకుండా అవసరాలకు మాత్రమే వనరులను వినియోగించుకునేలా వారి ఆలోచనా విధానాల్లో మార్పు రావాలి.
- ఆర్థికాభివృద్ధికి పర్యావరణానికి అనుకూలంగా ఉండే పద్ధతులను నవకల్పనలను ప్రోత్సహించాలి.
- పర్యావరణానికి గల శోషక సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్థిక కార్యకలాపాలకు పరిమితులు విధించాలి
- సుస్థిరాభివృద్ధి పరిపాలనాపరమైన ప్రభుత్వ పాత్రను విస్తరింపజేయాలి.
- వనరుల సంరక్షణను ప్రోత్సహించాలి.
- జీవవైవిధ్య పరిరక్షణ చేపట్టాలి

యూఎన్‌వో - సహస్రాభివృద్ధి లక్ష్యాలు

- 2000, సెప్టెంబర్ 6-8 తేదీల మధ్య న్యూయార్క్‌లో 189 దేశాలు పాల్గొన్న ఈ సదస్సులో 2015 సంవత్సరానికి సుస్థిరాభివృద్ధికి సంబంధించిన కింది లక్ష్యాలను సాధించాలని 'సహస్రాభివృద్ధి లక్ష్యాలు' అనే పేరుతో ముసాయిదాను విడుదల చేశారు. అవి..
- డాలర్ కంటే తక్కువ ఆదాయం గల పేదలను సగానికి తగ్గించాలి.
- 2015 నాటికి స్కూల్‌కు వెళ్లగలిగిన పిల్లలంతా ప్రాథమిక విద్యను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి
- లింగ వ్యత్యాసాన్ని రూపుమాపాలి
- మహిళా సాధికారితను సాధించాలి
- శిశు మరణాల సంఖ్యను తగ్గించాలి
- గర్భిణులకు పోషకాహారాన్ని తగినంత అందుబాటులో ఉంచాలి
- హెచ్ఐవీ/ఎయిడ్స్, మలేరియా ఇతర వ్యాధుల వ్యాప్తిని నివారించాలి. వీటికి సంబంధించిన చికిత్సా సదుపాయాలు ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలి.
- ప్రతి దేశం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను మిళితం చేసి పర్యావరణం వనరుల నష్టాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలి.
- జీవ వైవిధ్యానికి కలిగే నష్టాన్ని తగ్గించాలి.
- తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు లేని జనాభాలో కనీసం సగం మందికి 2015 నాటికి ఆ సదుపాయాలు కల్పించాలి.
- 2020 సంవత్సరం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మురికి వాడల్లో 100 మిలియన్ల జనాభా జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి.
- యూఎన్‌వో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు
- దీన్నే అజెండా 2030గా పిలుస్తారు. సెప్టెంబర్ 25, 2015 న్యూయార్క్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో సహస్రాభివృద్ధి లక్ష్యాల స్థానంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రవేశపెట్టారు. 2016-30 మధ్య ప్రపంచ దేశాలు సాధించాల్సిన లక్ష్యాలను Transforming our World - The 2030 Agenda for Sustainable Development పేరుతో విడుదల చేశారు. అవి..
- పేదరికం ఏ రూపంలో ఉన్నప్పటికీ పూర్తిగా రూపుమాపడం
- ఆకలిని అంతం చేసి ఆహార భద్రత, పోషక త్వాన్ని మెరుగుపరచడం, సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడం
- ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించడం
- చౌకగా ఉండే, విశ్వసించదగిన సుస్థిర ఆధునిక శక్తి వనరులను అందించడం
- లింగ సమానత్వాన్ని సాధించి బాలికలు, మహిళలకు సాధికారతను కల్పించడం
- అందరికీ మంచినీరు, పారిశుద్ధ్య నిర్వహణ స్థిరంగా లభ్యమయ్యేలా చూడటం
- సమ్మిళిత, సమానత్వ, నాణ్యతతో కూడుకున్న విద్యను అందించి అందరికీ జీవిత కాల అభ్యసన అవకాశాలు కల్పించడం
- దేశం లోపల, వెలుపల అంతరాలను తగ్గించడం
- మౌలిక సదుపాయాల కల్పన, సమ్మిళిత సుస్థిర పారిశ్రామికీకరణ నవకల్పనలను అందించడం
- నివాసయోగ్యంగా, సురక్షితంగా, సమ్మిళితంగా ఉండే విధంగా నగరాల అభివృద్ధి
- సుస్థిర సమ్మిళిత ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడం, ఉత్పాదకతతో కూడిన ఉపాధి, సంపూర్ణ ఉద్యోగిత కల్పించడం, అందరికీ యోగ్యమైన పనిని కల్పించడం
- సుస్థిరాభివృద్ధికి మహాసముద్ర, సముద్ర జల వనరులను సంరక్షించడం
- పర్యావరణ మార్పుల ప్రభావాలకనుగుణంగా తగిన చర్యలు చేపట్టాలి
- సుస్థిరాభివృద్ధికి శాంతియుత సమ్మిళిత సమాజాన్ని ప్రోత్సహించడం, అందరికీ న్యాయం అందేలా చూడటం, అన్ని స్థాయిల్లో జవాబుదారీతనం ఉండేలా వ్యవస్థలను ఏర్పాటు చేయడం
- భౌగోళిక జీవావరణాన్ని సంరక్షించడం, పరిరక్షించడం, మెరుగుపరచడం, అడవుల నిర్వహణ, ఎడారీకరణను నిరోధించడం, భూక్షీణతను నిలిపివేయడం, జీవ వైవిధ్య నష్టాన్ని తగ్గించడం
- సుస్థిరాభివృద్ధిలో భాగంగా సార్వత్రిక భాగస్వామ్యాన్ని పెంపొందించాలి

సుస్థిరాభివృద్ధి -పర్యావరణ అనుకూల అభివృద్ధి విధానాలు

- కింద తెలిపిన వివిధ నూతన పర్యావరణ అనుకూల అభివృద్ధి విధానాలను ఆయా రంగాల్లో అనుసరించడం ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చు. అవి..
- సేంద్రీయ వ్యవసాయం
- జీవ ఎరువులు
- జీవ క్రిమి సంహారకాలు
- వాటర్ షెడ్ నిర్వహణ
- పునరుత్పత్తి చెందే ఇంధన వనరుల వాడకం
- జీవ ఇంధనాల వాడకం
- హరిత నగరాలు
- సంప్రదాయేతర ఇంధన వనరులు
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా భారతదేశం అంతర్జాతీయ సమావేశాల్లో మరుకుగా పాల్గొంటున్నది.
- మన దేశంలో కూడా పర్యావరణ సమావేశాలను నిర్వహించడం ప్రజలను దానిలో భాగస్వాములను చేయడం జరుగుతుంది.
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా 2030 సంవత్సరం నాటికి మొత్తం ఇంధనంలో 40 శాతం తరిగిపోని ఇంధన వనరులు ఉండాలని నిర్ణయించింది.

జీబీకే పబ్లికేషన్స్,
హైదరాబాద్

ప్రాక్టీస్ బిట్స్

1. సుస్థిరాభివృద్ధి అనే భావనను మొదటిసారిగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
   1. 1983 2. 1987
   3. 1988 4. 1992
2. కింది వాటిలో ఎజెండా-2030గా దేన్ని పిలుస్తారు?
   1. సహస్రాభివృద్ధి లక్ష్యాలు
   2. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు
   3. COP - 21 సదస్సు
   4. రియో డి జనీరో సదస్సు
3. ఐక్యరాజ్య సమితి చరిత్రాత్మక సహస్రాబ్ది లక్ష్యాలను ఏ సంవత్సరంలో ఆమోదించింది?
   1. 2000 2. 2002
   3. 2015 4. 2016
4. ఐక్యరాజ్యసమితి 2030 సంవత్సరం వరకు మొత్తం ఎన్ని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకుంది?
   1. 14 2. 12 3.15 4. 17
5. కింది వాటిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యం కానిది గుర్తించండి?
   1. అన్ని రకాల పేదరికాన్ని అన్ని ప్రాంతాల్లో నిర్మూలించడం
   2. ఆకలిని నివారించి ఆహార భద్రత సాధించడం, పోషక విలువలు పెంపొందించడం
   3. అస్థిరమైన వినియోగ, ఉత్పత్తి విధానాలను అమలు జరిగేలా చూడటం
   4. లైంగిక సమానత్వం సాధించడం, మహిళలు, బాలికలకు సాధికారత కల్పించడం
6. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఏ సంవత్సరంలో ఆమోదించింది?
   1. 2000 2. 2010
   3. 2015 4. 2020
7. భారతదేశంలో సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని మొదటిసారిగా ప్రవేశపెట్టిన రాష్ట్రం?
   1. అస్సాం 2. మేఘాలయ
   3. నాగాలాండ్ 4. సిక్కిం
8. 'World Commission on Environment and Development'ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1. 1980 2. 1985
   3. 1987 4. 1983
9. సుస్థిరాభివృద్ధి ప్రాధాన్యతలను ఏ సమావేశంలో సూచించారు?
   1. 2007 బాలి సమావేశం
   2. 1997 క్యోటో ప్రొటోకాల్
   3. 2002 జొహాన్నెస్‌బర్గ్ సమావేశం
   4. 2009 కొపెన్ హెగెన్ సమావేశం
10. సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడే చర్యలను గుర్తించండి?
    1. సేంద్రీయ వ్యవసాయం
    2. వాటర్‌షెడ్ నిర్వహణ
    3. పునరుత్పత్తి చేసే ఇంధన వనరుల వాడకం
    4. పైవన్నీ

సమాధానాలు

1-1	2-2	3-1	4-4
5-3	6-3	7-4	8-2
9-3	10-4		

నిపుణ — విద్య, ఉద్యోగ సమాచారం

జిప్‌మర్‌లో..

పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (జిప్‌మర్) రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్ గ్రేడ్-II (జూనియర్ స్కేల్)9, చైల్డ్ సైకాలజిస్ట్- 1
- **అర్హతలు:** ఎంబీబీఎస్, సంబంధిత స్పెషాలిటీలో మెడికల్ పీజీ, ఎండీ, ఎంఎస్, డీఎం, ఎంఫిల్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయో పరిమితి:** స్పెషలిస్ట్ పోస్టులకు 40 ఏళ్లు, చైల్డ్ సైకాలజిస్ట్ పోస్టులకు 35 ఏళ్లు మించకూడదు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరి తేదీ:** మే 6
- **వెబ్‌సైట్:** https://jipmer.edu.in

ఎన్‌సీఎస్ఎంలో..

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ (ఎన్‌సీఎస్ఎం) కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టుల వివరాలు:** ఆఫీస్ అసిస్టెంట్ గ్రేడ్-III 5, టెక్నికల్ అసిస్టెంట్-ఎ (సివిల్): 3
- **అర్హతలు:** 10+2 డిప్లొమా (సివిల్) కంప్యూటర్ టైపింగ్ టెస్ట్ 10 నిమిషాల్లో 10500/ 9000 పదాలు ఇంగ్లిష్ లేదా హిందీలో టైప్ చేయగలగాలి.
- **వయోపరిమితి:** 25-35 సంవత్సరాలు మించరాదు
- **వేతనం:** ఆఫీస్ అసిస్టెంట్ గ్రేడ్-III పోస్టుకు రూ.19,000-రూ.63,000, టెక్నికల్ అసిస్టెంట్-ఎ పోస్టుకు రూ.29,000- రూ.92,300
- **దరఖాస్తు: వెబ్‌సైట్‌లో**
- **చివరి తేదీ:** ఏప్రిల్ 1
- **వెబ్‌సైట్:** www.ncsm.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ.. తెలంగాణ చరిత్ర, టెట్.. పెడగాగి కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఏమని పిలిచేవారు?

మార్చి 24 తరువాయి

19. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) దారుల్ ఉలూమ్ పాఠశాల పంజాబ్ విశ్వ విద్యాలయం అఫిలియేషన్ పొందింది.
బి) ఈ పాఠశాల నిర్మాణ సమయంలో హైదరాబాద్ నవాబు - అష్టలుద్దౌలా
సి) ఈ పాఠశాల నిర్మాణ సమయంలో హైదరాబాద్ దివాన్ - సాలార్‌జంగ్ -2
1) ఎ, బి, సి
2) ఎ, బి సరైనది, సి కాదు
3) ఎ సరికాదు, బి, సి సరైనది
4) ఏవీకావు

20. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం ఇవ్వండి?
ఎ) దఫ్తర్ ఈ ముల్క్ అంటే ఉత్తర ప్రత్యుత్తరాల శాఖ
బి) మజ్లిస్ -ఇ- ఇంతియాజ్-ఇ-మల్ గుజారి అంటే పరిపాలన లెవీ రెవెన్యూ బోర్డు
సి) బల్దియా అంటే హైదరాబాద్ మున్సిపాలిటీ
1) ఎ, బి, సి సరైనవి
2) ఎ, సరైనది, బి, సి కాదు
3) ఎ, బి సరికాదు, సి సరైనది
4) ఏవీకావు

21. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) జిల్లాబందీ విధానాన్ని సాలార్‌జంగ్ -2 1865లో తీసుకొచ్చాడు
బి) జిల్లాబందీ విధానం, రెవెన్యూ వసూళ్ల ఆధారంగా జిల్లాలని 3 రకాలుగా వర్గీకరించారు.
1) ఎ, సరైనది, బి సరికాదు
2) ఎ, సరికాదు, బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి రెండూ సరికావు

22. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) అటవీశాఖ - 1867లో ఏర్పాటు
బి) తపాలా శాఖ - 1869లో ఏర్పాటు
సి) సిటీ హై స్కూల్ -1870 ఏర్పాటు
1) ఎ, బి, సి సరైనవి
2) ఎ, బి సరైనవి
3) ఎ, సి సరైనవి
4) బి, సి సరైనవి

23. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) మదర్సా-ఇ- ఆయిజా- రాజ కుటుంబీకులు చదువుకునే విద్యాసంస్థలు
బి) మదర్సా ఇ-ఆలియా - సాధారణ ప్రజలు చదవుకునే విద్యాసంస్థలు
1) ఎ, బి సరికాదు
2) ఎ, బి సరైనవి
3) ఎ సరైనది, బి సరికాదు
4) బి సరైనది, ఎ సరికాదు

24. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) నిజాం కాలేజీ నిర్మాణ కాలం హైదరాబాద్ నవాబు - మహబూబ్ అలీ
బి) సిటీ కాలేజీ నిర్మాణం చేయించినది హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీ
1) ఎ, బి సరికాదు
2) ఎ సరికాదు బి సరైనది
3) ఎ, బి సరైనవి
4) ఎ సరైనది బి సరికాదు

25. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) చాదర్‌ఘాట్ స్కూల్ , మదర్సా ఇ- ఆయిజాలని కలిపి 1887లో నిజాం కాలేజీగా ఏర్పాటు చేశారు
బి) నిజాం కాలేజీ మొదటి ప్రిన్సిపల్ బషీరుద్దౌలా
1) ఎ సరైనది 2) ఎ, బి సరికాదు
3) ఎ సరైనది, బి సరికాదు
4) ఎ సరికాదు, బి సరైనది

26. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) నిజాం కాలేజీ మద్రాస్ యూనివర్సిటీ అఫిలియేషన్ పొందింది
బి) నిజాం కాలేజీలో ఆంగ్లం, హిందీ విద్యాబోధన జరిగేది
1) ఎ, బి సరైనది
2) ఎ, బి సరికాదు
3) ఎ సరికాదు, బి సరైంది
4) ఎ సరైనది, బి సరికాదు

27. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) ఆసఫ్ జాహీల కాలంలో న్యాయ స్థానాన్ని 'మహకమ్ -ఇ- సదర్ ' అని పిలిచేవారు
బి) న్యాయ సంస్కరణల తర్వాత మొదటి న్యాయశాఖ మంత్రి షంషీర్‌జంగ్
1) ఎ సరైనది, బి సరికాదు
2) ఎ, బి సరైనవి
3) ఎ, బి సరికాదు
4) ఎ సరికాదు, బి సరైనది

28. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాన్ని అత్రాఫ్ -ఇ-బల్దా అంటారు
బి) అత్రాఫ్ -ఇ-బల్దాను 1978లో సీఎం -నేదురుమల్లి జనార్దన్ రెడ్డి రంగారెడ్డి జిల్లాగా మార్చారు
1) ఎ, బి సరైనవి
2) ఎ, బి సరికావు
3) ఎ సరైనది, బి సరికాదు
4) ఏదీకాదు

29. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) హైదరాబాద్ బాల బాలికల పాఠశాల - గ్లోరియా బాలికల పాఠశాల
బి) దీనిని 1881 సం.లో నిర్మించారు.
సి) ఈ పాఠశాల నిర్మాణ సమయంలో బ్రిటిష్ గవర్నర్ జనరల్- లార్డ్ రిప్పన్
1) ఎ, బి సరైనవి
2) ఎ, బి, సి సరైనవి
3) ఎ, సి సరైనవి
4) సి మాత్రమే సరైనది

30. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) సాలార్‌జంగ్-1 ముగ్గురు ఆసఫ్ జాహీల వద్ద దివాన్‌గా పనిచేశాడు
బి) సాలార్‌జంగ్ -1 1853 నుంచి దివాన్‌గా బాధ్యతలు చేపట్టాడు
సి) సాలార్‌జంగ్-1ని దివాన్‌గా నియమించింది అష్టల్ ఉద్దౌలా
1) ఎ, బి మాత్రమే సరైనది
2) బి, సి మాత్రమే సరైనవి
3) ఎ, సి సరైనవి
4) ఎ, బి, సి సరైనవి

31. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) 1883 ఫిబ్రవరిలో సాలార్‌జంగ్-2 కలరాతో మరణించాడు
బి) హైదరాబాద్‌లో 1883, ఫిబ్రవరి నుంచి 1884 ఫిబ్రవరి వరకు బ్రిటిష్ రెసిడెన్సీ పాలన విధించారు
1) ఎ సరైంది, బి సరైంది కాదు
2) ఎ, బి సరైనవి
3) ఎ, బి సరికాదు
4) ఎ సరైంది కాదు, బి సరైంది

32. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) మీర్ మహబూబ్ అలీఖాన్ 1869లో 3 సం.ల వయస్సులో హైదరాబాద్ పాలకుడయ్యాడు.
బి) 1865-1883 వరకు పాలనా బాధ్యతలు సాలార్‌జంగ్-1 చేతిలో ఉన్నాయి.
1) ఎ, బి సరైనవి
2) ఎ, బి సరికావు
3) ఎ సరైంది, బి సరికాదు
4) ఎ సరికాదు, బి సరైంది

33. కింది వాటిని సరైన కాలక్రమంలో అమర్చండి?
ఎ) 1వ సాలార్‌జంగ్ - 1853-1883
బి) 2వ సాలార్‌జంగ్ -1884-1887
సి) 3వ సాలార్‌జంగ్ - 1912-1914
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) అన్నీ
5) ఎ మాత్రమే

34. కింది వారిలో ప్రధానులుగా పనిచేసిన హైదరాబాద్ నవాబులు?
ఎ) నిజాం అలీ బి) నజీరుద్దౌలా
సి) మీర్ మహబూబ్ అలీఖాన్
డి) మీర్ ఉస్మాన్ అలీఖాన్
1) ఎ, బి 2) ఎ, బి, సి, డి
3) బి, బి 4) సి, డి

35. కింది వాటిలో సరికాని జత?
1) సాలార్‌జంగ్-1- మీర్ తురాబ్ అలీఖాన్
2) సాలార్‌జంగ్ -2 - మీర్ లాయక్ అలీఖాన్
3) సాలార్‌జంగ్ -3 - మీర్ యూనస్ అలీఖాన్

36. అక్కన్న సరాయి ఎక్కడ ఉంది?
1) క్యాసారం - సంగారెడ్డి జిల్లా
2) మానకొండూర్ - కరీంనగర్ జిల్లా
3) మైసారం - మహేశ్వరం
4) కోదాడ - సూర్యాపేట

37. కింది గ్రంథాలయాలను వాటి స్థాపన స్థలాలతో జతపర్చండి?
ఎ) వేమన ఆంధ్ర భాషానిలయం 1) చిలుకూరు
బి) రైతు గ్రంథాలయం 2) హైదరాబాద్
సి) ఆంధ్ర విజ్ఞాన ప్రకాశిని 3) సూర్యాపేట
డి) ఆంధ్రభాషా నిలయం 4) ఖమ్మం
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-4, బి-3, సి-1, డి-2

38. బీడీ తయారీకి ఏ చెట్టు ఆకులను ఉపయోగిస్తారు?
1) పలాష్ 2) టెండు
3) టేకు 4) పనాస

39. కింది వాటిలో సరికాని జత?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

ఎ) ముల్కీ -స్థానికుడు
బి) దక్కనీ -స్థానికుడు
సి) నాన్‌ముల్కీ -స్థానికేతరుడు
డి) గైర్‌ముల్కీ - స్థానికేతరుడు
ఇ) అఫాకీ - స్థానికుడు
1) బి, ఇ 2) బి మాత్రమే
3) ఇ మాత్రమే 4) డి, ఇ మాత్రమే

40. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) బహమనీ రాజ్యాన్ని 1347లో స్థాపించింది-హసన్‌గంగూ
బి) హసన్‌గంగూ బహమనీ రాజ్యాన్ని గుల్బర్గా వద్ద స్థాపించాడు
సి) హసన్‌గంగూ ఒక సున్నీ ముస్లిం తెగకి చెందినవాడు
1) ఎ, బి, సి సరైనవి
2) ఎ, బి సరైనవి
3) ఎ, సి సరైనవి 4) బి, సి సరైనవి

41. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) మహ్మద్ గవాన్ పశ్చిమాసియా నుంచి వచ్చిన వర్తకుడు
బి) మహ్మద్ గవాన్ 3వ మహ్మద్ వద్ద ఆర్థిక మంత్రిగా పనిచేశాడు
సి) బహమనీ రాజ్యంలో పశ్చిమాసియా నుంచి వచ్చిన వారిని 'అఫాకీ'లు అనేవారు
1) ఎ, బి, సి సరైనవి
2) ఎ, బి సరైనవి
3) ఎ, సి సరైనవి
4) బి, సి సరైనవి

42. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) బీదర్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది మహ్మద్ షా
బి) బహమనీ రాజ్యం ప్రజల తిరుగుబాటులో మరణించిన ప్రధాని 3వ మహ్మద్
1) ఎ, బి సరైనది
2) ఎ, బి సరికాదు
3) ఎ సరికాదు, బి సరైనది
4) ఎ సరైనది, బి సరికాదు

43. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి?
ఎ) బహమనీ రాజ్యం 3వ మహ్మద్ మరణం తర్వాత 6 భాగాలుగా చీలిపోయింది.
బి) బహమనీ రాజ్యం నుంచి ఏర్పడిన ఒక ప్రాంతం - బీజాపూర్
1) ఎ, బి సరికాదు
2) ఎ, బి సరైనవి
3) ఎ సరికాదు, బి సరైనది
4) ఎ సరైది, బి సరికాదు

44. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం ఇవ్వండి?
ఎ) బీదర్‌ను పాలించిన వంశం బరీద్ షాహీ వంశం
బి) బీదర్‌లో మొదటి పాలకుడు అమీర్ అలీ బరీద్
1) ఎ, బి సరైనది
2) ఎ, బి సరికాదు
3) ఎ సరికాదు, బి సరైనది
4) ఎ సరైనది, బి సరికాదు

45. కింది వాక్యాలను పరిశీలించి సరైన సమాధానం ఇవ్వండి?
ఎ) 1970లో నిజాం అలీ లార్డ్‌వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్యసహకారంలో చేరాడు
బి) సైన్యసహకార ఒప్పందంలో చేరిన మొదటి రాజ్యం హైదరాబాద్
సి) సైన్యసహకార ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన బ్రిటిష్ రెసిడెంట్ ఆఫీసర్ శామ్యూల్
1) ఎ, బి సరైనవి 2) ఎ సరైనది
3) బి సరైనది 4) సి సరైనది

సమాధానాలు

19-2	20-1	21-2	22-1
23-1	24-3	25-3	26-4
27-1	28-3	29-3	30-1
31-4	32-1	33-3	34-3
35-3	36-3	37-2	38-2
39-3	40-2	41-3	42-2
43-3	44-1	45-2	

టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్